



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

ఆంధ్రప్రదేశ్



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231



సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ మంగళవారం 11, మార్చి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-




## మంగళగిరిలో ఉచిత ఎలక్ట్రికల్ బస్సు సేవలకు శ్రీకారం


- ఎయిమ్స్‌కు ఒకటి, లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి మరొకటి
- సిఎస్ఆర్ కింద ఎలక్ట్రిక్ బస్సులను అందజేసిన మెగా ఇంజనీరింగ్
- ఉచిత బస్ సర్వీసులను ప్రారంభించిన మంత్రి నారా లోకేష్

వివరాలు 4లో..

# ప్రణయ్ హంతకునికి ఉరిశిక్ష

- నల్లగొండ జిల్లా కోర్టు సంచలన తీర్పు
- మరో ఆరుగురికి జీవిత ఖైదు, జరిమానా
- నల్లగొండ అదనపు జడ్జి, ఎస్సీ, ఎస్టీ కోర్టు తుది తీర్పు
- కోర్టు వద్ద భారీ పోలీస్ బందోబస్తు
- ప్రతి ఆధారాన్నీ కోర్టుకు సమర్పించాం : పబ్లిక్ ప్రాసిక్యూటర్ దర్శనం నరసింహ





సుభాష్ శర్మ, ఉరిశిక్ష పడ్డ నిందితుడు

ఎడిటర్ డా॥అనిల్ కుమార్

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన మిర్యాలగూడ పట్టణంలో జరిగిన పెరుమాళ్ల ప్రణయ్ కులదురహంకార హత్య కేసులో సోమవారం నల్లగొండ అదనపు జడ్జి, ఎస్సీ, ఎస్టీ కోర్టు తుది తీర్పు ప్రకటించింది. ప్రణయ్ హత్య కేసులో మొత్తం ఎనిమిది మందిని నిందితులుగా గుర్తించగా.. ఏ1గా ఉన్న మారుతీరావు ఇప్పటికే ఆత్మహత్య చేసుకున్నారు. ఏ2 సుభాష్ శర్మకు మరణ శిక్ష, మిగతా ఆరుగురికి జీవిత ఖైదు, జరిమానా విధించినట్టు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు.

-మిగతా 2లో




## దేశ వ్యాప్తంగా చైతన్య విద్యా సంస్థలపై ఐటి దాడులు


అక్షర విజేత, హైదరాబాద్:

దేశవ్యాప్తంగా ఉన్న శ్రీచైతన్య విద్యాసంస్థలపై ఐటి సోదాలు చేపట్టారు.. తెలంగాణ , ఏపీ , ఢిల్లీ , ముంబై , బెంగుళూరు , చెన్నై లో ఏకకాలంలో ఐటి అధికారులు నేటి ఉదయం నుంచి సోదాలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న కాలేజీల్లో పెద్ద మొత్తంలో అక్రమాలు జరిగినట్టు అధికారులు గుర్తించినట్టు సమాచారం. కాగా నీట్, జేఈఈ వంటి పరీక్షల కోసం ఎంతో మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ కళాశాలలో జాయిన్ చేస్తూ ఉంటారు. అయితే గత కొంతకాలంగా ఈ కళాశాలల్లో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతుండటంతో

-మిగతా 2లో

## విజయ సాయిరెడ్డికి సీఐడీ నోటీసులు

అక్షర విజేత,వెలగపూడి



రాజ్యసభ మాజీ సభ్యుదు విజయ సాయిరెడ్డికి మంగళగిరి సీఐడీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈ నెల 12వ తేదీన ఉదయం 11 గంటలకు విచారణకు హాజరు కావాలని ఆదేశాలు ఇచ్చారు.నోటీసుల్లో 506, 384, 420, 109, 467, 120 (%ఎ%), రెడ్ విత్ 34 బీఎన్ఎస్ సెక్షన్లు ప్రస్తావించారు. కాకినాడ పోర్టు వాటాల బదిలీ కేసులో విజయ

## అమరావతిలో సంస్థలకు భూకేటాయింపులు

మంత్రుల కమిటీ కీలక నిర్ణయాలు



అక్షర విజేత,అమరావతి

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా చేసే భూకేటాయింపుల విషయంలో గతంలో ఉన్న విధానాన్నే కొనసాగిస్తామని మంత్రుల కమిటీ స్పష్టం చేసింది. రాజధాని అమరావతిలో సంస్థలకు భూకేటాయింపులపై రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ నేతృత్వంలో మంత్రుల కమిటీ సమావేశమైంది.రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ.భరత్, మంత్రులు కొల్లు రవీంద్ర, కందుల దుర్గేశ్ సమావేశానికి హాజరయ్యారు.భేటీ అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. "గతంలో 131 మందికి భూములు కేటాయించాం. వాటిలో 31 సంస్థలకు చేసిన కేటాయింపులను యథాతథంగా కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నాం.

-మిగతా 2లో



## ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు

పట్టువస్త్రాలు సమర్పించిన నారా లోకేష్

వివరాలు 2లో..

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు కృషి చేయాలి

అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి..
జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.

వివరాలు 2లో..





## శ్రీశైలంలో 27 నుంచి 31 వరకు ఉగాది బ్రహ్మోత్సవాలు

అక్షరవిజేత , నంద్యాల

నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 27వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఐదు రోజులపాటు ఉగాది మహోత్సవాల కార్యక్రమాలను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వాహకన అధికారి శ్రీనివాసరావు తెలిపారు.వివిధ శాఖాధిపతుల కార్యనిర్వాహణ అధికారులతో

-మిగతా 2లో

# ప్రణయ్ హంతకునికి ఉరిశిక్ష



ఇండియన్ ఆర్మ్స్ యాక్ట్ 1959 కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి కోర్టులో పోలీసులు చార్జిషీట్ దాఖలు చేశారు. ఐదేండ్ల పాటు కేసు వాదోపవాదాల అనంతరం నిందితుల్లో ఏ1 మారుతిరావు బెయిల్‌పై బయటకు వచ్చి 2020లో హైదరాబాద్‌లో సూసైడ్ చేసుకున్నారు. ఏ2 సుభాష్ శర్మకు ఉరి శిక్ష, ఏ3 మహమ్మద్ అస్గర్ అలీ, ఏ4 మహమ్మద్ అబ్దుల్ బారి, ఏ5 మహమ్మద్ అబ్దుల్ కరీం, ఏ6 తిరునగరి శ్రవణ్, ఏ7 సముద్రాల శివ, ఏ8 ఎం.ఎ.నిజాంకు జీవిత ఖైదు విధిస్తూ నల్లగొండ 2వ అదనపు సెషన్స్ కోర్టు సోమవారం తుది తీర్పును వెలువరించింది. ఈ కేసులో సరైన ఆధారాలు సేకరించి కోర్టులో చార్జిషీట్ సమర్పించి నిందితులకు శిక్ష పడే విధంగా చేసిన అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ పి.శ్రీనివాస్ (ఎస్డిపిఓ మిర్యాల గూడ), సబ్ ఇన్‌స్పెక్టర్ బి.సుధీర్‌కుమార్, ఎమ్మెల్సీ పీఎస్, ప్రస్తుతం ఎస్‌డీపీఓ కె.రాజశేఖర రాజు, ఎస్‌డీపీఓ మిర్యాలగూడ పీఎన్‌డి ప్రసాద్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మిర్యాలగూడ-1(టి) సైదిరెడ్డి, ఎస్ఐ సిడిఓ సిహెచ్, వీరస్వామి, ఏఎస్ఐ మధుసూధన్, లైజన్ అధికారులు, పినరేందర్, ఎన్.మల్లికార్జున్‌ను ఎస్పీ అభినందించారు.

మిర్యాలగూడ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2018 జనవరి 31న అమృత, ప్రణయ్ కులాంతర వివాహం చేసుకున్నారు. కూతురిపై అమితమైన ప్రేమ.. కులాంతర వివాహం ఇష్టంలేని అమృత తండ్రి మారుతీరావు ప్రణయ్ ను హత్య చేసేందుకు హంతకులకు సుపారీ ఇచ్చాడు. 2018 సెప్టెంబర్ 14న మిర్యాలగూ డలోని ఓ ఆస్పత్రి వద్ద మాటు వేసిన నిందితులు ప్రణయ్ ను అతి కిరాతకంగా చంపారు. దీనిపై మిర్యాలగూడ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్లో ప్రణయ్ తండ్రి పెరుమాళ్ల బాలస్వామి ఫిర్యాదు చేశారు. నిందితులు 8 మందిపై అండర్ సెక్షన ఎస్302 ఆర్ రెడ్ విత్ 34, 120(బి) రెడ్ విత్ 109 ఐపీసీ) (వి) ఆఫ్ ఎస్సీ ఎస్టీ /ఎస్టీ (పిఓఏ) యాక్టు 1989 , సెక్షన్ 25 (ఐఎన్ఏ) అండ్ 27 (3) ఆఫ్ అండ్

**ప్రతి ఆధారాన్నీ కోర్టుకు సమర్పించాం : పబ్లిక్ ప్రాసిక్యూటర్ దర్శనం నరసింహ**

ప్రణయ్ హత్య కేసులో పోలీసులు



సేకరించిన ప్రతి ఆధారాన్నీ కోర్టుకు సమర్పించడంలో కీలకంగా వ్యవహరించామని నల్లగొండ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దర్శనం నరసింహ చెప్పారు. తీర్పు అనంతరం కోర్టు ప్రాంగణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ప్రణయ్ దురహంకార హత్య తీర్పు కూడా సంచలనంగా మిగిలిందన్నారు. 2019 నుంచి నేటి వరకు 102 మంది సాక్షులను సేకరించి, 82 మందిని విచారించి, 1600 పేజీల చార్జిషీటును సమర్పించినట్టు వివరించారు.

**భారీ పోలీస్ బందోబస్తు..**

ప్రణయ్ హత్య కేసులో తుది తీర్పు సందర్భంగా సోమవారం ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో డీఎస్పీ శివరాంరెడ్డి సారథ్యంలో భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. నిందితులు అస్గర్‌ను గుజరాత్ రాష్ట్రం సబర్మతి జైలు నుంచి, అబ్దుల్ బారి, సుభాష్ శర్మను నల్లగొండ కోర్టుకు తీసుకురావడంతో భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఇతరులను ఎవరినీ కోర్టు ఆవరణలోకి అనుమతించలేదు.

**కనువిప్పు కలగాలి : ప్రణయ్ తండ్రి**

ఈ తీర్పుతోనైనా నేరస్తులకు కనువిప్పు కలగాలని ప్రణయ్ తండ్రి బాలస్వామి అన్నారు. ప్రణయ్ హత్య కేసులో కోర్టు తీర్పు నేపథ్యంలో సోమవారం మిర్యాలగూడలోని ప్రణయ్ సమాధి వద్ద ఆయన తండ్రి బాలస్వామి, తల్లి ప్రేమలత పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం బాలస్వామి మీడియాతో మాట్లాడారు. "ప్రణయ్ హత్యతో మేం చాలా కోల్పోయాం. ఇలాంటి హత్యలు జరగడం విచారకరం. ఈ తీర్పుతో కుల దురహంకార హత్యలు ఆగాలి" అని అన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు కృషి చేయాలి

**అక్షరవిజేత,. ఏలూరు**

ఏలూరు,ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జరిగిన జిల్లాస్థాయి పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తోపాటు జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్వో వి. విశ్వేశ్వరరావు,ఆర్డివో అచ్యుత అంబరీష్, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. భాస్కర్ లతో కలిసి అర్జీలు స్వీకరించారు. జిల్లాలో ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అందిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించి నాణ్యతగల ఎండార్స్ మెంట్ అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా శాఖాధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలుతీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని అందరూ మండల ప్రత్యేక అధికారులు ఆయా మండలాల్లో పి-4 సర్వే, ఎంఎస్ఎంవి సర్వే పురోగతిని కూడా పర్యవేక్షించాలన్నారు. మూడవ శనివారం ఆయా కార్యాలయాల్లో స్వచ్ఛ-ఆంధ్ర , స్వచ్ఛ-దివాస్ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు.

**అందిన అర్జీలలో కొన్ని..**

జంగారెడ్డిగూడెం మండల గురువాయిగూడం కు చెందిన వామిశెట్టి రమేష్ తమ భూమిని నిషేధితజాబితా నుండి తొలగించి క్రమబద్దీకరించాలని కోరారు. ముసునూరు మండలం గోపవరం కు చెందిన కొయ్యూరి తిరుపతమ్మ అర్జీనిస్తూ తమ భూమిని ఆన్ లైన్ చేసి పాస్ పుస్తకం ఇప్పించాలని కోరారు. ఏలూరు లంకపేటకు చెందిన అముజూరి సింహాచలం అర్జీనిస్తూ తనకు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. జంగారెడ్డిగూడెం మండలం ఘంటావారిగూడెం కు చెందిన కలపాల కృష్ణమూర్తి అర్జీనిస్తూ తమ తండ్రి ఇచ్చిన భూమిని తమ అన్నదమ్ముల ముగ్గురికి సమానంగా ఆన్ లైన్ చేయించి తహశీల్దారు వారి ద్వారా పట్టా ఇప్పించాలని కోరారు. లింగపాలెంకు చెందిన తగరం అన్నపూర్ణమ్మ అర్జీనిస్తూ తమ వ్యవసాయ బోరు బావి పూర్తిగా పోయి ఉపయోగం లేనందున ఎస్సీ కార్పోరేషన్ ద్వారా బోరుబావి మంజూరు చేయాలని కోరారు. లింగపాలెం కు చెందిన తగరం దాసు అర్జీనిస్తూ తాము నివశిస్తున్న నివేశన స్థలంకు సంబంధించి రెవిన్యూ రికార్డులో ఆన్ లైన్లో నమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ వ్యాప్తంగా చైతన్య విద్యా సంస్థలపై ఐటి దాడులు

పలువురు తల్లిదండ్రులు రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్రానికి భారీగా ఫిర్యాదులు చేశారు. దీంతో రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వ అధికారులు ఏకకాలంలో దేశంలోని పలు నగరాలలో ఉన్న ఈ కాలేజీలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పలు కాలేజీలకు అనుమతులు లేవని, హాస్టల్ భవనాలకు అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నారని తేలింది. అదేవిధంగా పరిమితికి మించి విద్యార్థులకు అడ్మిషన్లు తీసుకుంటున్నారని అధికారులు గుర్తించారు. దీనిపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## విజయ సాయిరెడ్డికి సీఐడీ నోటీసులు

సాయిరెడ్డిపై కేసు నమోదు అయింది.అయితే, కాకినాడ పోర్టు వాటాలను అక్రమంగా బదిలీ చేయించుకున్నారని సాయిరెడ్డిపై కేవీ రావు ఫిర్యాదు చేశారు. అయితే, పోర్టు వాటాల అక్రమ బదిలీపై సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డితో పాటు విజయ సాయిరెడ్డిపై మంగళగిరి సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు.

## అమరావతిలో సంస్థలకు భూకేటాయింపులు

రెండు సంస్థలకు గతంలో కేటాయించిన విధంగా కాకుండా వేరే చోట కేటాయింపులు చేయాలని నిర్ణయించాం. 16 సంస్థలకు స్థలంతోపాటు పరిధిని మార్చాం" అని మంత్రి తెలిపారు.

**ఇన్ని రోజులు రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టారు : మంత్రి పయ్యావుల కేశవ్**

రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ "అమరావతి సెల్ఫ్ సస్టెయినబుల్ ప్రాజెక్టు. మెజారిటీ నిధులను సీఆర్డీఏనే సమకూర్చుకునే విధంగా ప్రాజెక్టును డిజైన్ చేశాం. రాష్ట్ర ప్రభుత్వం నుంచి తాత్కాలికంగా సపోర్ట్ ఇస్తున్నాం అంతే. అదికూడా బయట సంస్థల ద్వారా రుణాల రూపంలో నిధులను సమకూర్చి ఇస్తున్నాం. అమరావతి నిర్మాణంలో భాగంగా ఖర్చు చేస్తున్న ప్రతి రూపాయి కూడా భవిష్యత్తులో అభివృద్ధి చెందిన తర్వాత భూములను అమ్మేసి అప్పులన్నీ కట్టే విధంగా డిజైన్ చేశాం. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై భారం పడకుండా అన్ని చర్యలు తీసుకున్నాం. రాజధాని కట్టాలంటే రూ. లక్షల కోట్లు కావాలని మాజీ సీఎం జగన్ గతంలో అన్నారు.రూ. . లక్షల కోట్లు ఏమైనా మేం ఖర్చు చేస్తున్నామా? లేదు కదా. సీఆర్డీఏ ద్వారా నిధుల సమీకరణ జరుగుతోంది. సీఆర్డీఏ ఆధ్వర్యంలోనే అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయి. భవిష్యత్తులో అభివృద్ధి చెందిన తర్వాత సీఆర్డీఏనే రుణాలు తీర్చేస్తుంది. ఇన్ని రోజులు రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టారు. వారి జీవితాలతో ఆడుకున్నారు. ఇప్పటికే పోలవరం, అమరావతి ప్రాజెక్టులు పూర్తయి ఉంటే ఇతర జిల్లాల అభివృద్ధిపై దృష్టి పెట్టేందుకు వీలుండేది" అని పయ్యావుల పేర్కొన్నారు.

## జయహొ భారత్ .. టీం ఇండియా విజయంపై సంబరాలు

**అక్షరవిజేత,భీమవరం :**

140 కోట్ల మంది భారతీయులు టీం ఇండియా ఆటతీరు పట్ల గర్వపడుతున్నారని, ఒక్క మ్యాచుల్లోనూ ఓడిపోకుండా గెలవడం అంత సులభమైన విషయం కాదని డిఎన్నార్ కళాశాల సెక్రటరీ గాదిరాజు సత్యనారాయణ రాజు (బాబు), వైస్ ప్రెసిడెంట్ గోకరాజు పాండు రంగరాజు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, డిఎన్నార్ కళాశాల ఆధ్వర్యం లో టీమ్ ఇండియా విజయంపై అభినందన సంబరాల కార్యక్రమాన్ని గన్నాబత్తుల క్రీడా మైదానంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఛాంపియన్ ట్రోఫీ తోపాటు దేశప్రజల హృదయాలను గెలుచుకున్నారని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ప్రపంచంలో క్రికెట్ మొదటి స్థానంలోనే ఉందని, దుబాయ్ లో జరిగిన ఛాంపియన్ ట్రోఫీలో భారత్ విజయం సాధించడం మన భారతీయులందరికీ గర్వకారణమని అన్నారు. పిడి బీవీ నరసింహరాజు, పీవీ నరసింహ రాజు, డి దుర్గారావు, జిడి నాయుడు భారత్ విజయంపై హర్షం ప్రకటించారు.



## శ్రీశైలంలో 27 నుంచి 31 వరకు ఉగాది బ్రహ్మోత్సవాలు

ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఉగాది ఉత్సవాలకు కర్ణాటక రాష్ట్రంతో పాటు పలు ప్రాంతాల నుంచే కాకుండా మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల నుంచి ముఖ్యంగా సోలాపూర్, సాంగ్లీ తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ఉత్సవాలకు భక్తులు వస్తున్నారని వారి కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.క్షేత్రానికి విచ్చేసే భక్తులందరితో అధికారులు మర్యాదగా మెలగాలని ప్రతి భక్తుడిని ఒక అతిథిగా భావించాలని సూచించారు. ఉగాది ఉత్సవాలు ఈనెల 27వ తేదీన ప్రారంభమవుతున్నప్పటికీ వారం రోజుల ముందుగానే భక్తులు క్షేత్రానికి చేరుకునే అవకాశం ఉందని అందుకే ఈనెల 20వ తేదీ కల్లా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత విభాగల అధికారుల ను ఆదేశించారు.కాలిబాట నుంచి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక శ్రద్ధ కనబడుచాలని సూచించారు. ఉత్సవాలకు కాలిబాట మార్గంలో వెంకటాపురం నాగలూటి దామెర్లకుంట పెద్ద చెరువు మఠం భావి భీమునికులను కైలాస ద్వారం మీదుగా క్షేత్రానికి వస్తారని కాలిబాట మార్గంలో తగిన సదుపాయాలను కల్పించాలని అటవీశాఖ అధికారులను సమన్వయం చేసుకుని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మహా శివరాత్రి సందర్భంగా వేయబడ్డ మంచినీటి కులాయిలన్నింటినీ ఉగాది ఉత్సవాలలో కూడా వినియోగించుకో అనే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. లక్షలాది సంఖ్యలో వస్తున్న భక్తులకు దేవస్థానం వైద్యశాలలో అవసరమైన మేరకు ఔషధాలను అందుబాటులో ఉంచాలని సూచించారు.గుండె జబ్బులు మొదలైన వాటికి అత్యవసరమైన మందులు కాలి నడిపిన వచ్చే భక్తులకు బొబ్బల నుండి ఉపశమనం కల్పించేందుకు పూత మందులు ఆయింట్మెంట్ వాటిని సిద్ధంగా ఉంచుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య నివారణ నిర్వహణకు గాను మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో చేపట్టినట్టుగానే కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు చెత్తాచెదారాలను తొలగించేందుకుగాను అవసరమైన సంఖ్యలో ట్రాక్టర్లను వ్యక్తులను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులకు సూచించారు.క్షేత్ర పరిధిలో పలుచోట్ల శాశ్వతమరుగుదొడ్లను భక్తులకు వినియోగించుకునేందుకు వీలుగా వాటిని అందుబాటులో ఉంచాలన్నారు. వాటికి అవసరమైన నీటిని కూడా సమకూర్చాలని సూచించారు. ఉత్సవాలలో భక్తులను అలరించేందుకు కన్నడ సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు.కన్నడ భక్తి సంగీత విభాగ దగ్గరికి కార్యక్రమాలను ఏర్పాటు చేయడంతో పాటు కన్నడ ప్రవచనాలు కన్నడ భక్తి నాటకాలను కూడా ఏర్పాటు చేయాలని ప్రజా సంబంధాల అధికారి వారిని కోరారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో భక్తుల కాధునిక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు కార్యనిర్వాణా అధికారి పేర్కొన్నారు.

## ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు

**అక్షరవిజేత,కదిరి**



శ్రీ సత్యసాయి జిల్లా కదిరిలోని శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. కల్యాణ మహోత్సవాన్ని వీక్షించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తో పాటు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, హిందూపూర్ ఎంపీ బీకే పార్థసారథి, టీడీపీ సీనియర్ నేత పల్లె రఘునాథరెడ్డి,ఇతర టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో సేవా దృక్పథం

**అత్యవసర పరిస్థితులలో పురుడు పోసి తల్లి బిడ్డలను కాపాడిన ఫీడర్ ఈఎంటి హరి**

**అక్షరవిజేత ,కొయ్యూరు :**



మారుమూల ఫీడర్ ఇ ఎమ్ టీ అంటే వాహనం నడపడం వస్తే సరిపోదు. అత్యవసర పరిస్థితుల్లో ఎంతో కొంత వైద్య సేవలు, తప్పని పరిస్థితులలో డెలివరీ సైతం చేయగలగాలి. అదే చేశాడు కొయ్యూరు మండలం మర్రివాడ ఫీడర్ ఇ ఎమ్ టీ హరి. అల్లూరు జిల్లా కొయ్యూరు మండలం మారుమూల లోయలపాలెం గ్రామానికి చెందిన డిప్పల నిర్మల అనే గర్భిణీ స్త్రీని రాజేంద్ర పాలెం పిహెచ్సికి సోమవారం ఫీడర్ వాహనంపై మర్రివాడ పంచాయతీ ఈఎమ్ టీ హరి తరలిస్తుండగా, మార్గమధ్యలో పురిటి నొప్పులు ఎక్కువయ్యాయి. చాకచక్యంగా వ్యవహరించిన ఈఎంటీ హరి ఆశా వర్కర్ వంతల సుందరమ్మ సహాయంతో పురుడు పోసి తల్లి ఒడికి బిడ్డని చేర్చాడు ఈఎంపీ హరి. తదనంతరం తల్లి బిడ్డలను క్షేమంగా రాజేంద్రపాలెం పి హెచ్ సి కి తరలించాడు మర్రివాడ ఫీడర్ ఈఎంటి హరి. సకాలంలో చాకచక్యంగా ఫీడర్ ఈఎమ్ టీ వ్యవహరించడం వలన తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు. మంచి మనసుతో సకాలంలో సేవలు అందజేసిన లీడర్ ఈఎంటి హరిని పలువురు ప్రశంసించారు.

## 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ శ్రీ నూకాంబిక ఆటో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ సురేష్ పట్నాయక్

**అక్షరవిజేత, కొయ్యూరు :**



శ్రీ నూకాంబిక ఆటో యూనియన్ యజమానులు, డ్రైవర్లు 10వ తరగతి రాసే విద్యార్థులకు శ్రీ నూకాంబిక ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు సురేష్ పట్నాయక్ ఆర్థిక సహకారంతో స్టేషనరీ అందజేయడం జరిగిందని తెలిపారు ఈ వరాల్లోకి వెళ్తే అల్లూరు జిల్లా కొయ్యూరు మండలం డౌనూరు గ్రామానికి చెందిన సురేష్ పట్నాయక్ నర్సీపట్నం శ్రీ నూకాంబిక ఆటో యూనియన్ ఉపాధ్యక్షుడుగా ఉన్నారు అయితే 10వ తరగతి విద్యార్థులకు ఏదో ఒక రూపంలో తన వంతు సహకారం అందించాలని దృక్పథ%శీ%తో తమ యూనియన్ యజమానులు డ్రైవర్లు పిల్లలకు ఈ తన ఆర్థిక సహకారంతో స్టేషనరీని సోమవారం అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు ఇదే విధముగా ప్రతి సంవత్సరం 10వ తరగతి చదివే విద్యార్థులకు స్టేషనరీ తమ యూనియన్ సభ్యులు పిల్లలకు డౌనూరు, గదభ పాలెం, చిట్టెంపాడు, మూలపేట పంచాయతీల్లో ఉన్న విద్యార్థులకు కూడా అందజేయ డం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ నూకాంబిక ఆటో యూనియన్ అధ్యక్షులు అంకంరెడ్డి శ్రీను కోశాధికారి నాయుడు కార్యదర్శి నూకరాజు గౌరవ అధ్యక్షులు సత్తిబాబు మెంబర్లు సుబ్బారావు అప్పారావు రాజేష్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# నూర్ భాషా దూదేకులకు చట్టసభలలో ప్రాతినిధ్యం వహించే అవకాశం కల్పించండి

**అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :**



మర్రిపాడు మండల నూర్ భాషా కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు ఎస్.కె మహబూబ్ బాషా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.రాష్ట్రం లో ఉన్న 20 లక్షల మంది నూరుభాష కులస్థులకు చిరకాల వాంఛ అయిన చట్ట సభలలో నూరుభాషా కులం తరపున ప్రాతినిధ్యం వహించడానికి అవకాశం ఇవ్వాలని పలుమార్లు అన్ని రాజకీయ పార్టీ లకు విన్న వించడం జరిగినది . 2013 లో గుంటూరు లో జరిగిన దూదేకుల గర్జన సభకు ముఖ్యమంత్రి విచ్చేసి నూరుభాషలకు 5 ఎమ్మెల్యే , 2 ఎంపీ సీట్ లు తెలుగుదేశం పార్టీ తరపున కేటాయిస్తామనీ లక్ష మంది నూరుభాష ల సాక్షిగా ప్రకటించారు. కానీ మాకు ఎలాంటి సీట్ లను కేటాయించలేదు . యువగళం పాదయాత్ర సందర్భముగా దూదేకుల కులస్తులతో జరిగిన ఆత్మీయ సమావేశం లో గౌరవ యువనాయకులు, మంత్రి వర్యులు నారా లోకేష్ మాట్లాడుతూ 1999 లో విజయవాడ పచ్చిమ నియోజకవర్గం నుండి కె నాగుల్ మీరా కి తెలుగుదేశం పార్టీ అవకాశం ఇచ్చిందని , మేము అధికారం లోకి రాగానే నోరుభాషలను చట్ట సభలలో అవకాశం ఇస్తామని మాట ఇచ్చివున్నారు .అలాగే నామినేటెడ్ పదవులలో ముస్లిం లతో పాటు నూరుభాషలకు జనాభా ప్రాతిపదికన నామినేటెడ్ పదవులు కేటాయించాలని కోరుచున్నాము. ప్రతి మైనారిటీ నామినేటెడ్ పదవులలో 2:1 నిష్పత్తి లో చైర్మన్ , డైరెక్టర్ ,మెంబర్స్ గా నియమించాలి .తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో లో నూరుభాషలకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని , కార్పొరేషన్ కు 100 కోట్లు లను కేటాయిస్తామని ప్రకటించారు.చాలా కార్పొరేషన్ లు ప్రకటించారు కానీ నూరుభాష కార్పొరేషన్ ఏర్పాటు వేయలేదు.ఇప్పటికీ అయినా నూరుభాష కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలని కోరుచున్నాము.స్థానిక సంస్థల ఎన్నికల సందర్భముగా నూరుభాష లు అధికం గా ఉన్న ప్రాంతాలలో పార్టీల తరపున నూరుభాష అభ్యర్ధులను నియమించాలని కోరుచున్నాము ..ప్రతి జిల్లా నుండి తెలుగుదేశం పార్టీ తరపున పార్టీ పుట్టినప్పటి నుండి పార్టీ కోసం పనిచేసిన నూరుభాష లకు అత్యధికం గా నామినేటెడ్ పదవులు , పార్టీ పదవులు కేటాయించాలని కోరుచున్నాము.నూరుభాష ల పిల్లలు స్కూల్స్ లో ఎదుర్కొంటున్న ఆన్లైన్ లో నమోదు సందర్భముగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దీని పరిష్కారం కొరకు ఓకే పర్మినెంట్ గో ను ఇండియన్ -ఇస్లాం - దూదేకుల గా ఇవ్వాలని కోరారు..ఈ కార్యక్రమము లో మర్రిపాడు మండల మండల అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా, మండల కార్యదర్శి ఆర్ సిద్దయ్య, మండల వైస్ ప్రెసిడెంట్. షేక్ కాలేశా, సమన్వయ కమిటీ అధ్యక్షులు హుస్సేన్ పీరా,ఎస్.కె మబూ సాహెబ్, ఎస్.కె ఖాదర్ వలీ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిజం అజేయమైనది





**సిపిఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర**

**అక్షరవిజేత,బద్వేల్/నెల్లూరు బ్యూరో**

కడప జిల్లా బద్వేల్ పట్టణం లోని జె.వి. భవన్ లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఏరియా సమితి ఆధ్వర్యంలో రాజకీయ వైజ్ఞానిక శిక్షణ తరగతుల ను సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ప్రారంభించారు. ఈ తరగతులకు ప్రిన్సిపల్ గా సిపిఐ పట్టణ కార్యదర్శి పి బాలు వ్యవహరించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన విప్లవకర ఏకైక రాజకీయ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సాయిధంతిక రాజకీయ లపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలర్పించిన రజాకారులను తరిమికొట్టి పేదలకు భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ కానీ నేడు భారతదేశంలో అనేక సంస్కరణలో వచ్చాయని ఈ సంస్కరణలో పేదలను అభివృద్ధి పరచడంలో ఎంత మాత్రం ఉపయోగపడాలని లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు యొక్క ఆర్థిక సామాజిక స్థితిగతులపై ఎప్పటికప్పుడు మెలకువగా ఉంటూ గమనిస్తూ దేశ చరిత్రలో సమగ్ర అభివృద్ధిలో సమగ్ర అభివృద్ధిలోతమ వంతు పాత్ర వహించాలని అ నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను నిరసించాలని ఆయన పిలుపునిచ్చారు ఉపాధి హామీ చట్టం ప్రవేశపెట్టడంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకమని తెలిపారు ప్రతి కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు రాజకీయ సైద్ధాంతిగా అవగాహన కల్పించుకోవాలని లేకుంటే మతోన్మాదులను ఎదిరించలేమని నేడు కేంద్రంలో నియంతృత్వ పరిపాలన సాగిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం మద్దతుగా అండగా నిలబడటం సిగ్గుచేటు అన్నారు ఈ శిక్షణ తరగతుల్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ ,పి .చంద్రశేఖర్ ఉపాధ్యాయుడు సావంత సుధాకర్ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ ఏరియా కార్యవర్గ సభ్యులు ఇమ్మానియేల్ పెంచలయ్య నాగేష్ విజయమ్మ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ..... మోసం గ్యారంటీ

**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో ( తాడేపల్లిగూడెం)**



బూటకపు వాగ్దానాలతో ప్రజలను వంచించి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని మాజీ డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో యువత పోరుబాట పోస్టర్ను సోమవారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బాబు షూరిటీ జాబ్ గ్యారంటీ ఎలా ఉన్నా బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అంటూ ఆయన ఎద్దేవా చేశారు. 12వ తేదీన నిర్వహించే యువత పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి పేద పిల్లల చదువుల కోసం ఫీజు రీఎంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశ పెట్టారని వైసీపీ హయాంలో విద్యా దీవెన, వసతి దీవెన కింద సుమారు 18 వేల కోట్లు అందజేశామన్నారు. మార్చిలో ఇవ్వాల్సిన నిధులు ఎన్నికల నిబంధన కారణంగా అగిపోయాయని దానికి సంబంధించిన నిధులు ఉన్నప్పటికీ విద్యార్థులకు ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం మోసం చేసిందని ఆయన ఆరోపించారు. తల్లికి వందనం పథకం అమలు చేయాలంటే 12 వేల కోట్లు కావాలని కానీ బడ్జెట్లో 8,000 కోట్లే కేటాయించారు అన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తోందంటూ ఆయన తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. ఇంగ్లీష్ వీడియో వస్తే పేద ప్రజలు బాగుపడిపోతారని భయంతో కూటమి నాయకులు ఇంగ్లీష్ మీడియం వ్యతిరేకించారని విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో ఒకేసారి 17 వైద్య కళాశాలలో మంజూరు చేయగా ఐదు కళాశాలలో ప్రారంభించడం కూడా జరిగిందని మిగిలినవి నిర్మాణంలో ఉన్నాయని ఇది తమ రికార్డ్ అని అన్నారు. మెడికల్ సీట్లు అక్కర్లేదంటూ కూటమి ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయడం దుర్మార్గమైన చర్య అన్నారు. కూటమి నాయకులు మట్టి దోపిడీ ద్వారా లక్షల రూపాయలు దోచుకుంటున్నారని ఆరోపించారు. నియోజవర్గంలో శాంతిభద్రతల పరిస్థితి పూర్తిగా క్షీణించిందని అల్లుడు లేని విధంగా డాబా సంస్కృతి ప్రారంభమైందని వీటిని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు జనసేన నాయకులు నిర్వహించడం శోచనీయం అన్నారు. సమావేశంలో ముప్పిడి సంపత్ కుమార్, కర్రీ భాస్కర్ రావు, చెన్న జనార్దన్ రావు పాల్గొన్నారు.

# జనసేన ఆవిర్భావ దినోత్సవ గోడ పత్రికలు ఆవిష్కరణ



**అక్షరవిజేత,సంగం/నెల్లూరు బ్యూరో**

సంగం గ్రామం బస్టాండ్ సెంటర్ లో సోమవారం నియోజకవర్గ ఇన్చార్జి నలిశెట్టి శ్రీధర్ సూచనల మేరకు మావిళ్ల ఆనంద్ రావు, తోట భాస్కర్, గుమ్మాలపాటి మదన్ ఆధ్వర్యంలో ఆవిర్భవ దినోత్సవం గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈనెల 14తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవం కాగా నిర్వహించే కార్యక్రమాలపై చర్చించారు. వారు మాట్లాడుతూ జనసేన పార్టీ గత 13 సంవత్సరము ల నుండి దశాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు, ఒడిదుడుకుల, అవమానాలు తర్వాత కూటమి అధికార భాగస్వామ్యంతో పండగ వాతావరణంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ గ్రామంలో జరుగు జనసేన పార్టీ ఆవిర్భావ సభకు ఆత్మకూరు నియోజకవర్గ సంగం మండలం జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంగం మండల జనసేన పార్టీ నాయకులు, అభిమానం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ కార్యాలయంలో గ్రీవెన్స్ డే..



**అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో**

మర్రిపాడు మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం నాడు గ్రీవెన్స్ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు రైతులు తమ యొక్క సమస్యలను ఆయా స్థాయి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురాగా అర్జీలను పరిశీలించి సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేస్తామని వారు తెలిపారు.ఈ గ్రీవెన్స్ డే లో అధికారులు ఎంపీడీవో నాగేశ్వర ప్రసాద్,అగ్రికల్చర్ ఏవో రామ్మోహన్, హౌసింగ్ ఏఈ రవికుమార్, ఏపీఓ వెంకటరమణ, ఇరిగేషన్ ఏఈ సురేష్ బాబు,ఆర్ అండ్ బి ఏఈ ఫయాజ్, ఏపిఎం బుజ్జమ్మ మరియు మండల సంబంధిత అధికారులుపలువురు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్‌కు వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలి



**అక్షర విజేత విశాఖ బ్యూరో::**

ప్రతి సోమవారం వీఎంఆర్డీఏ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కు వచ్చే ఫిర్యాదులను,వినతులను గడువులోగా పరిష్కరించాలని వీఎంఆర్డీఏ ఛైర్పర్సన్ ఎంవి ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమీషనర్ కె.ఎస్.విశ్వనాథన్(ఐఎఎస్) అధికారులను ఆదేశించారు, సోమవారం జరిగిన ప్రజాదర్బార్ లొ పలువురు బాధితులు తమ వినతులను అందజేశారు,బాధితుల సమస్యలను స్వయంగా విని ఆయా సమస్యలు త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు,వచ్చిన ఫిర్యాదులు మరలా పునరావృతం కాకుండా చూడాలని కోరారు, సొమవారం ప్రజాదర్బార్ కు మొత్తం పదహారు పిర్యాదులు రాగా వీటిలో నాలుగు పరిపాలన,పదకొండు ప్లానింగ్,ఒకటి రెవెన్యూ, విభాగాలకు చెందిన పిర్యాదులు ఉన్నాయి, సమావేశంలో జెసికె రమేష్, ప్రధాన అర్బన్ ప్లానర్ శిల్ప ప్రధాన ఇంజినీర్ వినయ్ కుమార్, కార్యదర్శి మురళి కృష్ణ,ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ



అక్షర విజేత మంగళగిరి....!


యర్రబాలెం హల్ ఎహ్ సాన్ ఫౌండేషన్ విజయవాడ వారి సహకారంతో నిరుపేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. సోమవారం యర్రబాలెం బసవతారకనగర్ లో ఫౌండేషన్ కన్వీనర్ మొహమ్మద్ బకియతుల్లా ఆధ్వర్యంలో నిరుపేదలకు రంజాన్ తోఫా ను పంపిణీ చేశారు. ఒక్కో నిరుపేద కుటుంబానికి 15కిలోల బియ్యం, రెండు కేజీల పచ్చి శనగ పప్పు, కేజీ చింతపండు, కేజీ పంచదార, రెండు లీటర్ల నూనె, అరకేజీ కారం, 200గ్రాముల పసుపు, 200 గ్రాముల డాల్డా ప్యాకెట్ ను పంపిణీ చేశారు. సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బకియతుల్లా మాట్లాడుతూ హల్ ఎహ్ సాన్ ఫౌండేషన్, విజయవాడ వారి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా రంజాన్ పర్వదినం సందర్భంగా నిరుపేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మస్జీద్ కమిటీ సభ్యులు నాగరాజు నాయుడు(ఇస్మాయిల్),షేక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# నందవరం మోడల్ స్కూల్ విద్యార్థుల ఉధారమైన సహాయం



అనాథ పిల్లలకు చేయూత.

అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో : ఏపీ మోడల్ స్కూల్ నందవరం విద్యార్థులు వారి ప్రిన్స్ పాల్ లక్ష్మీ నారాయణ సహకారంతో నెల్లూరులోని జనహిత వాత్సల్య ఫౌండేషన్కు 25000/- రూపాయలు విరాళంగా అందించి, ఉదారతను మరియు మానవీయతను చాటుకున్నారు. విద్యార్థుల ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్ అయినటువంటి సి హెచ్ కళావాణి విద్యార్థుల్లో సానుభూతిని మరియు మానవీయతను పెంపొందించేందుకు, తాము పొందిన పాకెట్ మనీ లో కొంత భాగాన్ని పొదుపుగా ఉంచి అనాథ పిల్లలకు సహాయం చేయాలని ప్రేరేపించారు ఈ ఆలోచనను విద్యార్థులు ఎంతో ఆసక్తిగా స్వీకరించి తన తల్లిదండ్రులతో పంచుకున్నారు తల్లిదండ్రులు కూడా దీనికి పూర్తి మద్దతునిస్తూ తమ పిల్లల్లో మంచితనాన్ని సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు ప్రోత్సహించారు పాఠశాల అధ్యాపక వర్గం కూడా ఈ మంచి కార్యక్రమానికి తమ సహా యాన్ని అందించగా సరసా శ్రీనివాస్ కుమార్ ప్రత్యేకంగా ప్రధాన పాత్ర పోషించారు ఈ హృదయపూర్వక విరాళం విద్యార్థుల్లో ఉన్న సానుభూతి మానవీయత సామాజిక బాధ్యతను ప్రతిబింబిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తోంది. చిన్న ప్రయత్నాలు కూడా సమాజంలో గొప్ప మార్పులను తీసుకు రాగలవని ఈ **ఉదాహరణ స్పష్టంగా నిరూపిస్తోంది.**


JANAHITA
(Regd. No. 182 of 1989)
Dodla Varada Reddy Welfare Complex
# 26-14-1170, Vatsalyapuri, Kondayapalem Road, Nellore - 524 004, Andhra Pradesh.
80 G Exemption Sanctioned Vide, F.No. 213/80 G/ W-1 NLR/LIT-GNT/09-10
Dt. 27-11-2009 by Commissioner of Income Tax GUNTUR
Pan No.: AAATJ1540J
Cell : 9866203867
9959130703
RECEIPT
No. 802
Date
DONATION towards
Received with thanks from Sri / Smt / M/S.
Rupees
Rs. 25,000/-
Signature of the Donor
Signature of the Receiver

# మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు: ఎస్సై కుటుంబరావు

అక్షరవిజేత,. చింతలపూడి



మైనర్లకు వాహనాలు ఇస్తే ముందుగా తల్లిదండ్రులపై వాహన చట్టాన్ని ప్రయోగించడం జరుగుతుందని చింతలపూడి ఎస్సై కుటుంబరావు హెచ్చరించారు సోమవారం ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ డ్రైవింగ్ లైసెన్స్ ఉంటేనే వాహనం నడపాలని లేదంటే వారిపై మోటార్ వెహికల్ ట్రాఫిక్ చట్టం కింద కేసులు నమోదు చేయబడతాయని ఎస్సై తెలిపారు ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని. ట్రాక్టర్ డ్రైవర్లు లౌడ్ స్పీకర్లు పెట్టి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు

# మంగళగిరిలో ఉచిత ఎలక్ట్రికల్ బస్సు సేవలకు శ్రీకారం

**ఎయిమ్స్ కు ఒకటి, లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి మరొకటి**
**సిఎస్ఆర్ కింద ఎలక్ట్రిక్ బస్సులను అందజేసిన మెగా ఇంజనీరింగ్**
**ఉచిత బస్ సర్వీసులను ప్రారంభించిన మంత్రి నారా లోకేష్**




అక్షర విజేత మంగళగిరి....!

నియోజకవర్గ పరిధిలో ఉచిత ఎలక్ట్రికల్ బస్సు సేవలను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసంలో సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. సుదూర ప్రాంతాల నుంచి ఎయిమ్స్ హాస్పటల్, పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చే ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్న విషయం మంత్రి లోకేష్ దృష్టికి వచ్చింది. సిఎస్ఆర్ నిధుల నుంచి బస్సులను సమకూర్చాల్సిందిగా మెగా ఇంజనీరింగ్ %డ% ఇన్ ఫ్రాస్ట్రక్చర్ (%వీజు×ూ%)ను మంత్రి లోకేష్ అభ్యర్థించారు. లోకేష్ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన %వీజు×ూ% ఫౌండేషన్ రూ.2.4కోట్ల విలువైన రెండు అత్యాధునిక %ూశ్రీవవీ్తుు% 7 మీటర్ల ఎలక్ట్రిక్ బస్సులను అందజేసింది. ఈ బస్సుల్లో ఒకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్, డిజిపి ఆఫీసు మీదుగా ఎయిమ్స్ కు నడుస్తుంది. మరొకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్ మీదుగా పానకాలస్వామి గుడివరకు నడుస్తుంది. ఎయిమ్స్ కు వెళ్లే బస్సు ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు, పానకాలస్వామి ఆలయానికి వెళ్లే బస్సు ఉదయం 7నుంచి రాత్రి 8గంటల వరకు ప్రయాణీకులకు ఉచితంగా సేవలందిస్తుంది. . ప్రతి బస్సు 18 మంది ప్రయాణికుల సామర్థ్యంతో ఒక ఛార్జీతో 150 కి.మీ. వరకు నడపగలదు. ఈ బస్సులు డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ ప్యానెళ్లు, ఎలక్ట్రానిక్ హైడ్రాలిక్ పవర్ స్టీరింగ్ (%జు×ూ%), రియల్-టైమ్ వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్స్ (%ఉ్గూ%), రివర్స్ పార్క్ అసిస్ట్ సిస్టమ్స్ (%ూాూ%) వంటి అత్యాధునిక సౌకర్యాలతో భద్రతాప్రమాణాలు కలిగి ఉంటాయి. ఈ కార్యక్రమంలో ఒలెక్ట్రా గ్రీన్టెక్ లిమిటెడ్ ఛైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ %ఖ.ఎ%. ప్రదీప్, ఎయిమ్స్ డైరక్టర్ శాంతా సింగ్, డిప్యూటీ డైరక్టర్ శశికాంత్, లక్ష్మీనరసింహస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ.కోటిరెడ్డి, టిటిడి బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీదేవి, పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షురాలు కేశంనేని శ్రీఅనిత, తాడేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు అమరా సుబ్బరావు, తాడేపల్లి పట్టణ పార్టీ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, టిడిపి నాయకులు గోవాడ దుర్గారావు, కొల్లి శేషు, షేక్ రియాజ్, తాళ్ల అశోక్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





# జీలుగుమిల్లి శ్రీ జగదాంబ అమ్మవారి ఉత్సవాలకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హాజరు



అక్షర విజేత జీలుగుమిల్లి

జీలుగుమిల్లి శ్రీ జగదాంబ అమ్మవారి ఉత్సవాలకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సతీసమేతంగా విచ్చేశారు. ఈ కార్యక్రమానికి కారటం రాంబాబు, కారటం సాయి, గడ్డమనుగు రవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. డీఎస్పీ, ఆర్డీవో, ఏడు మండలాల సీఐలు, ఎస్ఐలు, జీలుగుమిల్లి మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, టీ నరసాపురం మండల అధ్యక్షుడు అడపా నాగరాజు, సత్యనారాయణ రాజు,కూటమి నాయకులు పాల్గొన్నారు. ఉత్సవానికి హాజరైన ప్రజలను అలరించేందుకు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

జబర్దస్త్ టీమ్ నుండి హైపర్ ఆది, ఆటో రాంప్రసాద్, బుల్లెట్ భాస్కర్, నరేష్ తమ స్కిట్లతో ప్రేక్షకులను నవ్వించారు.

డ్యాన్సర్స్ మణికంఠ, తేజస్విని తమ నృత్యాలతో అలరించారు. ఉత్సవంలో పాల్గొన్న భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, నైవేద్యాలు సమర్పించారు. ఈ ఉత్సవానికి చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఉత్సవ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పోలీసులు భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ ఉత్సవం విజయవంతంగా నిర్వహించడం పట్ల ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సంతోషం వ్యక్తం చేశారు. ఉత్సవ నిర్వాహకులను,ాకారులను ఆయన అభినందించారు. ఈ ఉత్సవం ప్రాంత ప్రజలందరికీ పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చింది. ఈ ఉత్సవం ద్వారా భక్తులందరూ అమ్మవారి కృపకు పాత్రులయ్యారని ఎమ్మెల్యే తెలిపారు. ఉత్సవానికి హాజరైన వారందరికీ ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఈ ఉత్సవానికి రావడం వలన భక్తులందరూ ఎంతో సంతోషించారు.

# జాబ్ మేళాకు అపూర్వ స్పందన

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం)



యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో నిర్వహించిన జాబ్ మేళాకు వచ్చిన అపూర్వ స్పందన తమకు ఎంతో సంతృప్తి ఇచ్చిందని జనసేన యువనేత బొలిశెట్టి రాజేష్ అన్నారు. సోమవారం ఆయన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. జాబ్ మేళాలో సుమారు 6000 మంది యువతీ యువకులు తమ పేర్లు నమోదు చేసుకోగా వారిలో 11 50 మందికి తొలి విడతగా నియామక పత్రాలు అందజేశామన్నారు. మిగిలిన వారికి రెండో విడతలో ఉద్యోగాలు వస్తాయన్నారు. జాబ్ మేళాకు వచ్చిన ప్రతి ఒక్కరికి రవాణా సౌకర్యంతో పాటు భోజన సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేసి సహకరించిన లోటస్ ఇంగ్లీష్ మీడియం యాజమాన్యా నికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. జాబ్ మేళాకు జిల్లా నుంచే కాక ఇతర ప్రాంతాల నుంచి కూడా యువత భారీగా వచ్చారన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యం అన్నారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సహకారంతో నిర్వహించిన జాబ్ మేళాకు జనసేన నాయకులతో పాటు జనసేన ఐటీ వింగ్ నిర్వాహకులు, పోలీసులు, సిబ్బంది విద్యార్థి విభాగ నాయకులు సహకరించారు. ఈ ఏడా చివర్లో ఐటీ సంస్థలతో మరో నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమానికి విశేష ప్రాచుర్యం కల్పించిన మీడియాకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. సమావేశంలో జనసేన పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి, మండల అధ్యక్షులు అడప ప్రసాద్, పెంటపాడు మండల అధ్యక్షులు పుల్ల బాబి, మైలవరపు రాజేంద్రప్రసాద్, నీ ల పాల దినేష్, అడబాల రామారావు, ముఖేష్, చాపల రమేష్, పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ఎల్ల వేళల అందుబాటులో ఉండాలి

## జడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య

అక్షర విజేత కడప



ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని జడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య అన్నారు.

సోమవారం కడప నగరం కాగితాల పంటలలో ఆంధ్రప్రదేశ్ బహు జన సంక్షేమ సంఘం కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా జడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అందెల బాల ఓబయ్య ఎల్లవేళలా ప్రజాసేవలో ఉండాలని, అలాగే ప్రజల సమస్యలపై పోరాడుతూ అండగా ఉండాలని కోరారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు అందెల బాల ఓబయ్య మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వ అధికారులు దృష్టికి, అధికారంలో ఉన్న రాజకీయ నాయకుల దగ్గరికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని బహుజన సంక్షేమ కార్యాలయం ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని కడప నగరంలో ప్రారంభించామని తెలిపారు. మా బహుజన సంక్షేమ నేను, మా కార్యకర్తలు ప్రజలకు ఏ సమస్యలు వచ్చినా ఆఫీసులో అందుబాటులో ఉంటామని అన్నారు. అలాగే 2018 సెప్టెంబర్ 14న రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టించిన పెరుమాళ్ళ ప్రణయ్ పరువు హత్య కేసులో నల్గొండ జిల్లా ఎస్సీ ఎస్టీ రెండో అదనపు కొట్టు ఎ టు సుభాష్ శర్మకు ఉరిశిక్ష, మిగిలిన వారికి జీవిత ఖైదు ఊదించడం పట్ల బహుజన సంక్షేమ సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ కోర్టు తీర్పు మరొకసారి పరువు హత్య చేస్తే ఎంతటి వారైనా శిక్ష తప్పదని అలాగే చట్టం ముందు అందరూ సమానమే అని విశ్వాసం నమ్మకం కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు విజయ రాణి, ఎల్లటూరు ఎంపీటీసీ నాగమల్లారెడ్డి, నల్లగారిపల్లె ధనుంజయ రెడ్డి, నాగపల్లె సర్పంచ్ మల్లేష్, లారెన్స్, రామయ్య, సూరి, చీమలపెంట రాజన్న, సుబ్బరాయుడు, ప్రేమ్ కుమార్, సీమోను, తదితరులు పాల్గొన్నారు.

# పేటలో యువత పోరు' పోస్టర్లు ఆవిష్కరణ

అక్షర విజేత చిలకలూరిపేట

విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ ఈనెల 12వ తేదీన నర్సరావుపేట లో వైఎస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో 'యువత పోరు'వైసీపీ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పోస్టర్లు ఆవిష్కరించిన మాజీ మంత్రి వర్యులు విడదల రజిని ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూకూటమి ప్రభుత్వంలో మోసపోతున్న విద్యార్థులు, యువతకు తోడుగా వైఎస్ఆర్‌సీపీ నిలుస్తుంది. ఈనెల 12వ తేదీ ఉదయం 10 గంటలకు నర్సరావుపేట లోని వైస్సార్సీపీ జిల్లా కార్యాలయం నుంచి 'యువత పోరు' ర్యాలీ ప్రారంభం అయ్యి కలెక్టరేట్‌కు చేరుకుని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తాం. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ ప్రభుత్వం చేస్తున్న మోసంపై గళం విప్పుదాంరాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి కూటమి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలైంది. ఇప్పటి వరకు ఒక్క హామీని కూడా అమలు చేయలేదు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోనూ సరైన కేటాయింపులు చేయలేదు. చంద్రబాబు రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేశారు.



వైయస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తెచ్చారు. ఈ పథకం ద్వారా ఎంతో మంది పేదలు ఉన్నత చదువులు అభ్యసించారు. డాక్టర్లు, ఇంజినీర్లుగా స్థిరపడ్డారు. వైయస్ జగన్ సీఎం అయ్యాక మరో అడుగు ముందుకు వేసి వసతిదీవెన పథకం కింద హాస్టల్ ఖర్చులు అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి తూట్లు పొడుస్తోంది. తక్షణం రూ.4,600 కోట్ల బకాయిలు చెల్లించాలి. ఫీజుల కోసం కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారు. ఎన్నికల్లో రూ.3 వేల నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ బడ్జెట్‌లో ఎక్కడా దీని ప్రస్తావన లేదు. వైయస్ జగన్ పాలనలో 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుడితే ఈ ప్రభుత్వం వాటిని ప్రైవేట్ పరం చేయడానికి సిద్ధమవుతోంది. కూటమి ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ చేస్తున్న 'యువత పోరు'లో అందరూ భాగస్వాములు కావాలి. 'యువత పోరు'లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలిరావాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమం లో యువజన విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షులు కందుల శ్రీకాంత్, నాదెండ్ల జడ్పీటీసీ కాట్రగడ్డ మస్తానరావు, చిలకలూరిపేట ఎంపీపీ దేవినేని శంకర రావు, యడ్లపాడు మండల కన్వీనర్ జాలాది శంకర్, మాజీ ఎంపీపీ మద్దూరి భాస్కర రెడ్డి,మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ దరియవాలి, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కొప్పురావూరి పటేల్, సింగారెడ్డి కోటిరెడ్డి, మంగు ఏడుకొండలు మరియు పలువురు వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు .

## యాసిన్ బ్రాగ్ సెట్, ఏ.పీ.ఆర్. ఎస్ పోటీ పరీక్షలకు ఎంపికైన చార్లెస్ విద్యార్థి నీ షేక్.మొహమ్మద్ యాసిన్ను అభినందించిన మాజీ మంత్రివర్యులు, ప్రస్తుత శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు



అక్షర విజేత చిలకలూరిపేట

అకాడమిక్ విద్యతోపాటు, పోటీ పరీక్షలకు ఒక ప్రణాళిక ప్రకారం చదివితే విజయం చేకూరుతుందని మాజీ మంత్రివర్యులు, ప్రస్తుత శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు అన్నారు. పాఠశాల స్థాయిలో ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్న సెయింట్ చార్లెస్ పాఠశాల ఐదో తరగతి విద్యార్థి షేక్.మొహమ్మద్ యాసిన్ను ఆదివారం సాయంత్రం తన నివాస గృహంలో ప్రత్యేకంగా అభినందించారు. గతంలో యాసిన్ బ్రాగ్ సెట్, ఏ.పీ.ఆర్. ఎస్ పోటీ పరీక్షలకు ఎంపికయ్యాడు. శిక్షణ ఇచ్చిన పోటీ పరీక్షల నిపుణులు, : ఏ.పీ.జే అబ్దుల్ కలాం కాంపిటేటివ్ కోచింగ్ వ్యవస్థాపకులు, షేక్.జాఫర్ ను ప్రత్యేకంగా అభినందించి కొనియాడారు.

# చలో పిఠాపురం పోస్టర్ విడుదల





అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం)

కాకినాడ జిల్లా పిఠాపురం లో 14న నిర్వహించే జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని కోరుతూ చలో పిఠాపురం పోస్టర్ను స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, జనసేన యువనేత రాజేష్ ఆవిష్కరించారు. రాజేష్ మాట్లాడుతూ రాష్ట్రానికి భవిష్యత్తు జనసేన పార్టీ అన్నారు. పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం హోదాలో నిర్వహిస్తున్న సభను పండుగ వాతావరణంలో విజయవంతం చేయాలని కోరారు. చారిత్రాత్మక ఎన్నికల విజయం తర్వాత జరుగుతున్న మొదటి ఆవిర్భావ దినోత్సవం విజయవంతం కావడానికి తాడేపల్లిగూడెం నియోజకవర్గం నుంచి భారీ ఏర్పాటు చేశామన్నారు. మహిళలకు ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేశామని వేలాదిగా కార్లు బస్సులలో వస్తున్న నాయకులకు కార్యకర్తలకు ఎటువంటి ఆటంకం లేకుండా అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలోవర్తనపల్లి కాశి,పుల్లా బాబి,అడపా ప్రసాద్,మైలవరపు రాజేంద్రప్రసాద్, మద్దాల మణికుమార్,నీలపాల దినేష్,కేసిరెడ్డి మధులత,కన్నయ్య,అడ్డగర్ల సూరి, గట్టు గోపికృష్ణ,కొనకళ్ల హరినాథ్, గుండుమొగుల సురేష్, స్నేహ రామకృష్ణ,పిడుగు రామ్మోహన్ బ్రదర్స్,బైనపాలెపు ముఖేష్,లక్ష్మణ్ రెడ్డి,శ్రీను పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి



అక్షర విజేత చిలకలూరిపేట

చిలకలూరిపేట మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ రంజాన్ మాసం సందర్భంగా ఆదివారం రాత్రి పట్టణంలోని 10 వ వార్డు, గుర్రాల చావిడి వద్ద ముస్లిం సోదరులకు ఇచ్చిన్న ఇఫ్తార్ విందులో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరసోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన స్వయంగా వారికి ఆహార పదార్థాలు వడ్డించి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విందు అనంతరం ముస్లింలు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పుల్లారావు పాల్గొన్నారు. అల్లాహ్ దయతో రాష్ట్రప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, కూటమిప్రభుత్వం మరో 15 ఏళ్లు అధికారంలో ఉండాలని పుల్లారావు ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజా రమేష్, టీడీపీ నాయకులు షేక్ టీడీపీ కరిముల్లా, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పఠాన్ సమద్ ఖాన్, మధుమాల రవి, అల్లబక్షు, జానీ భాష, అబ్దుల్లా భాష, సయ్యద్ రఫీ, అబ్దుల్ రెహమాన్, ముల్లా కరిముల్లా, బేరింగ్ మౌలాలి, అబ్దుల్ రజాక్, అబ్దుల్ మజీద్, బిడింగ్ కరీముల్లా, షేక్ అజహర్ ముస్లిం మత పెద్దలు, నాయకులు, కార్యకర్తలు తదితులున్నారు.

# మీడియాతో మాట్లాడిన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని

## వేసవికాలం రిత్యా ప్రజలందరూ మంచినీటిని పొదుపుగా వాడుకోవాలి.

అక్షర విజేత చిలకలూరిపేట

చిలకలూరిపేట పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నాడు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలకలూరిపేటకు సంబంధించి 52 ఎకరాల్లో ఉన్న రెండూ మంచినీటి చెరువులో కూడా మంచినీరు ఉన్నప్పటికీ వేసవికాలం రిత్యా ప్రజలందరూ మంచినీటిని పొదుపుగా వాడుకోవాలి. అయితే ఈ వేసవకాలం పట్టణ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఈ వేసవి కాలంలో నీరు అందించే విధంగా మన స్థానిక ఎమ్మెల్యే పుల్లారావు కృషి చేస్తున్నారు అన్నారు. పట్టణంలో నీరు వృధా కాకుండా అంటే లీకులు లేకుండా ఎక్కడైనా లీకులు ఉంటే వాటిని అక్కడికక్కడే లీకులు సమస్యలను పరిష్కరించి వాటిని అరికట్టడం జరిగినది. ఈ సందర్భంగా సిబ్బందిని చైర్మన్ అభినందించారు.

**120 మైక్రాన్లు కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ వాడకూడదు...**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ సంబంధంగా ప్లాస్టిక్ నిషేధం పై తగు చర్యలు తీసుకుంది. నెలలో మూడో శనివారం ఈ ప్లాస్టిక్ గురించి ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేసి వాటిని అరికట్టాలి అని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 120 మైక్రాన్లు సంబంధించి దానికన్నా తక్కువ పరిమాణం కలిగి ఉన్న ప్లాస్టిక్ ని వాడకూడదు. అని ఏదైనా ప్లాస్టిక్ ఒకసారి ఉపయోగించే అంటే కూరగాయలు తీసుకువెయ్యటం ఏవైనా సరుకులు తీసుకెళ్లే 120 మైక్రాన్లు కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ వాడకూడదు. వాటిని ఒక్కసారి ఉపయోగించె వాటిని అసలు వాడకూడదు. ఈ విషయంలో వర్తకులు పట్టిన ప్రజలు సహకరించాలి అని కోరారు. ఈ ప్లాస్టిక్ ఉపయోగించడం ప్రజలు అనేక వ్యాధులు బారిన పడతారని ముఖ్యంగా క్యాన్సర్ వ్యాధి వచ్చే సూచనలు ఉన్నాయన్నారు. భావితరాల వాళ్ళు భవిష్యత్తు బంగారంగా ఉండాలంటే మనం ఇప్పటినుండి ఈ ప్లాస్టిక్ పై వాడకం తగ్గిస్తే చాలా చక్కగా ఉంటుందని తెలిపారు. అంతరం జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో చిలకలూరిపేట మున్సిపాలిటీ పట్టణ ప్రజలు 90% టాక్స్ చెల్లిస్తారని ఆయన అన్నారు. ఈ సంవత్సరం కూడా పట్టణ ప్రజలు సకాలంలో టాక్స్ చెల్లించి మున్సిపల్ అభివృద్ధి తోడ్పడాలి అని ఆయన కోరారు.

ఇఫ్తార్ విందు కు సహకరించిన ముస్లిం పెద్దలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు..

మార్చి నెల రంజాన్ మాసం కావడంతో చిలకలూరిపేట పట్నంలో నా ఆధ్వర్యంలో పలుచోట్ల ఇఫ్తార్ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఈ ఇఫ్తార్ సహకరించిన ముస్లిం పెద్దలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఇఫ్తార్ విందు సమయంలో చిలకలూరిపేట పట్టణంలోని పలు ప్రాంతాలలో పురుషోత్తపట్నం సుభాని నగర్ ఎన్టీఆర్ నగర్ గుర్రాల చావడి మొదలగు ముస్లింలు ఉన్న ప్రాంతాలలో కొన్ని సమస్యలు ఆయా ప్రాంతం వాళ్ళు తెలిపారని తెలిపారు. ముస్లింల మైనార్టీ అన్ని సమస్యలను వినతిపత్ర రూపంలో ఎమ్మెల్యే పుల్లారావు కి పట్టణ అధ్యక్షులు మైనార్టీ అధ్యక్షులు మేమందరము కలిసి వినత పత్రం అందించి ఆ సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో టిడిపి అధ్యక్షులు పటాన్ సమ్మద్ ఖాన్, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీ భాష,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు అల్లా బక్షు, టిడిపి మైనార్టీ సెల్ జిల్లా నాయకులు అబ్దుల్ మజీద్, రసూల్, ముల్లా కరిముల్లా, సర్దార్, సుభాని,టిడిపి నాయకులు షేక్ అజారుద్దీన్, బీడింగ్ కరిముల్లా, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.



## వేంగడ పంచాయితీలో సచివాలయం ఇవ్వాలి

అక్షర విజేత అనంతగిరి:

అనంతగిరి మండలం వేంగడ పంచాయితీలో సచివాలయం కేంద్రం మంజూరు చేయాలని గ్రామప్రజలు,ప్రజా ప్రతినిధులు ఆద్వర్యంలో అనంతగిరి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎ.వి.వి.కుమార్ కు విన్నతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు మాట్లాడుతూ...అనంతగిరి మండలంలో 24 పంచాయితీలు ఉండగా 21 సచివాలయాలు మాత్రమే శాంక్షన్ చేశారు. మారుమూల పంచాయితీ అయిన వేంగడ గ్రామ పంచాయితీకి సచివాలయం కేటాయించకుండా పైనంపాడు పంచాయితీలో విలీనం చేయడం వలన 12 నుండి 16 కిలోమీటర్ల దూరంలో ఉండడంతో ప్రజలు,వికలంగులు,వృద్ధులు, వికలాంగులు వితంతువులు, సచివాలయం సేవాలు పొందడం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేంగడ పంచాయతీలో 2500 జనాభా కలిగి ఉన్నారు.ప్రభుత్వం ఇప్పుడు సచివాలయం మంజూరు చేసే ప్రక్రియలో ప్రజల సౌకర్యార్థం కోసం వేంగడ పంచాయితీలో సచివాలయం కేంద్రం మంజూరు చేయాలని ఎంపిడిఓకి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేంగడ మాజీ సర్పంచ్ ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షుడు సివేరి కొండలరావు,ఎస్.బుట్టన్న వేంగడ సూపర్ సర్పంచ్ ఎమ్ గోవింద్ వేంగడ వైస్ సర్పంచ్,పీసా కమిటీ సభ్యులు మజ్జి రామన్న,సివేరి కళ్యాణ్,పాంగి భీమన్న,మజ్జి మాణిక్ చందర్,గోమంగి కొనోడి.సింహాద్రి, అప్పలనాయుడు,వార్డు మెంబర్స్ చప్పి సింహాద్రి, బడ్నాయిన్న, భూషన్న,పాంగి రాజారావు, రాంబాబు, మజ్జి గోవింద్,అద్దునాయుడు,రామారాజు కొండలరావు మరియు తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ హర్ష ఆర్ట్స్, రైస్ కూల్ డ్రింక్స్ వ్యాపార సంస్థను ప్రారంభించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ..



**అక్షర విజేత చిలకలూరిపేట**

చిలకలూరిపేట మండలం పసుమర్రు వాస్తవ్యులు పాటిబండ్ల నాగేశ్వరరావు కుమారుడు శ్రీ హర్ష పట్టణంలోని భాస్కర్ సెంటర్ లోని గ్రంథాలయం పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ హర్ష ఆర్ట్స్, రైస్ కూల్ డ్రింక్స్ వ్యాపార సంస్థను ప్రారంభించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారి వెంట లిజాలాది సుబ్బా రావు , సాతులూరి కోటి, షేక్ మీరావలి, దార్ల ఏలియా , కొప్పుల రత్నకుమార్ కొప్పుల దినకర్ కొమ్ము రాజేష్ అడపా రవి, లింగాల విజయ్ లి తదితరులున్నారు

## తాండవ కాలువల ఆధునీకరణ పనులకు శంకుస్థాపన.





**అక్షర విజేత కోటనందూరు.**

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనం దూరు మండలం శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, తుని ఎమ్మెల్యే యనమల దివ్య ఆదేశాలతో తాండవ ఆధునీకరణ పనులు ప్రారంభమైనవి. ఈరోజు(సోమవారం )భీమవరపుకోట మేజర్ కాలువ, కోటవురట్ల మేజర్ కాలువలలో పూడికతీత పనులకు శ్రీకారం చుట్టారు. తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, వైస్ చైర్మన్ మేడపురెడ్డి జోగిబాబు లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్, వైస్ చైర్మన్ లు మాట్లాడుతూ భీమవరపు కోట మేజర్ కాలువకు 9.80 లక్షలు, కోటవురట్ల మేజర్ కాలువకు 11. 70 లక్షల తో ఆధునీకరణ పనులు చేపట్టినట్లు తెలియజేస్తూ త్వరలో మరిన్ని కాలువలు అభివృద్ధి చేస్తామని తెలియజే శారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల టిడిపి ప్రెసిడెంట్ నందిపల్లి వెంకటరమణ, కాలువల ప్రెసిడెంట్ రాయపరెడ్డి రమణ, పాములవాక భాస్కర్ నాయుడు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కుల్లయ్యానాయుడు, డి ఈ అనురాధ, జేఈ ఎన్ శ్యామ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## చలో పిఠాపురం జనసైనికులు వేలాదిగా తరలి రావాలి! దొడ్డి గర్ల సువర్ణ రాజ్



**గోపాలపురం అక్షర విజేత,**

ఈ నెల చలో పిఠాపురం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం మార్చి 14న, చిత్రాడ లో జరగబోవు జనసైనికులు వేలాదిగా తరలిరావాలని గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డి గర్ల. సువర్ణ రాజు పిలుపునిచ్చారు. సోమవారం జనసేన పార్టీ కార్యాలయం వద్దమండలం లో జనసేన మండల ప్రెసిడెంట్ పోల్నాటి రాజేంద్ర అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సువర్ణ రాజు మాట్లాడుతూ ప్రతి మండలానికి కూడా రెండు బస్సులను ఏర్పాటు చేయడం జరిగింది, జనసైనికులు భారీ సంఖ్యలో జనసేన నాయకులు కార్యకర్తలు జన సమీకరణ చేసి 14న దేవరపల్లిలో గల డైమండ్ జంక్షన్ పార్కు చేరుకుంటే అక్కడనుండి నాలుగు మండలాల జనసైనికులు వీర మహిళలు కార్యకర్తలు ఒక చోట చేరుకుని, చింతలపూడి, పోలవరం నియోజకవర్గ కార్యకర్తలు కూడా చేరుకుంటారు అక్కడ నుంచి అందరూ కలిసి భారీ ర్యాలీతో 150 కిలోమీటర్ల లో గల సభా ప్రాంగణానికి చేరుకోవాలని సువర్ణ రాజు కోరారు. గోపాలపురం నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మద్దాల కాశీ విశ్వనాధ సనారి గోపాలపురం టౌన్ ప్రెసిడెంట్ రామలిల్లాధర్, జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు పోసిన గణపతి , కొవ్వూరు పాడు గ్రామ అధ్యక్షులు ప్రగడ రాంబాబు , భీమోలు ఉమా మహేశ్వరరావు, దొండపూడి గ్రామ అధ్యక్షులు షేక్ బద్రి , కరిచర్ల గూడెం స్వామి , కరగపాడు శివ , జనసేన మండల సెక్రటరీ యంత్ర పాటి శ్రీనుకార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మంత్రాలయం ట్రావెల్స్ యాజమానులు.

**అక్షర విజేత మంత్రాలయం**

మండల కేంద్రమైన మంత్రాలయం లో డ్రైవర్ సంగమేష్ సుమారు 20 సంవత్సరాల నుండి ప్రైవేటు వాహనాల డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపతూ, జనవరి మాసంలో 25 వ తేది న అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మంత్రాలయం ప్రైవేటు వాహనాల యజమానులు మానవత్వం తో డ్రైవర్ సంగమేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని మంచి మనసుతో ఆలోచించి యజమానులతో చందాలు సేకరించారు. చందాల రూపంలో సేకరిం చిన మొత్తం డబ్బు ను సుమారు 31,000/- రూపాయలను సంగమేష్ భార్య కు అందించా రు. అంతేకాకుండా యజమానులు 25 ల బియ్యం పాకెట్ ను అందించారు. ఈ కార్యక్రమంలో వడ్డే.నారాయణ, సాంబశివ గౌడ్,అమీన్ భాష, నరేష్, వడ్డే.వెంకట్ రాజు,రఘు,ఈషా,విజయ్, మాధవరం రఘు,ఎల్లా, ఖాజా, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జీవ ఇంధనమే భవిష్యత్తు తరాలకు ప్రత్యామ్నాయం

### గ్రీన్ ఎనర్జీ పై అందరికీ అవగాహన ఉండాలి వైభవ్ డాంగే,ఐ ఐ ఎమ్ నాగపూర్ ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ గ్రీన్ ఎనర్జీ వ్యవస్థాపకులు







**అక్షర విజేత మంగళగిరి....!**

నాగార్జున వర్సిటీ జియో ఇంధనమే భవిష్యత్తు తరాలకు ప్రత్యామ్నాయమని, గ్రీన్ ఎనర్జీ పై అందరికీ అవగాహన ఉండాలనిఐ ఐ ఎమ్ నాగపూర్ కు చెందిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ గ్రీన్ ఎనర్జీ వ్యవస్థాపకులు వైభవ్ డాంగే పేర్కొన్నారు. భారత ఆర్థిక వ్యవస్థలో బయో ఫ్యూఎల్,గ్రీన్ ఎనర్జీ ప్రభావం పై ఎ ఎన్ యు లో జరిగిన సదస్సు లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థపై వీటి ప్రభావం ఎలా ఉంటున్నదో అనే అంశాలపై ఈ సమావేశంలో ఆయన చర్చించారు.

ఇంధన వనరుల లభ్యత ను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తు తరాలవారికి సహజ సిద్ధమైన, ప్రాకృతిక వనరుల నుండి అంటే సహజ వనరులను ఉపయోగించి, పర్యావరణానికి హాని కలిగించకుండా ఇంధనాన్ని ఎలా ఉత్పత్తి చేయవచ్చునో అందులో అతిముఖ్యమైన బయోఫ్యూయల్ మరియు గ్రీన్ ఎనర్జీ అనే అత్యంత కీలక అంశాలను ఆయన వివరించారు. కామర్స్,వ్యాపారనిర్వహణ శాస్త్ర పీఠాధిపతి ఆచార్య రామినేని శివరామ్ ప్రసాద్ ఈ సదస్సుకు సభాధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎ ఎన్ యు ప్రవేశాల విభాగం సంచాలకులు ఆచార్య పి బ్రహ్మాజీ మాట్లాడుతూ పర్యావరణ సంరక్షణకు జీవ ఇంధనం ఎంతలా పడుతుందో వివరించి ,వందన సమర్పణ చేశారు. ఈ సదస్సుకి గౌరవ అతిథులుగా ఎ ఎన్ యు తాత్కాలిక ఉపకులపతి ఆచార్య కంచర్ల గంగాధరరావు,రెక్టార్ ఆచార్య కె రత్న షీలా మణి, ఆర్ట్స్ కామర్స్,లా కళాశాల ప్రచార్యులు ఆచార్య ఎమ్ సురేష్ కుమార్,సైన్స్ కళాశాల ప్రచార్యులు ఆచార్య కె వీరయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సదస్సుకు సంచాలకులుగా ఆచార్య రామినేని శివరామ్ ప్రసాద్, ఆచార్య ఎమ్ సుబ్బారావు,ఆచార్య పి బ్రహ్మాజీ వ్యవహరించారు. విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థి వికాస సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



# ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు






**అక్షర విజేత పల్నాడు జిల్లా, నరసరావుపేట**

? ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 106 ఫిర్యాదులు అందాయి.

? ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదుల కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలనిఎస్పీ సూచించారు.

? బెల్లంకొండ మండలం గంగిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన ఆసుల జగన్ అను అతనికి 3 1/2 సంవత్సరాల క్రితం విజయవాడ నందు కడప జిల్లాకు చెందిన జబ్బిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అను అతను పరిచయమైనట్లు, జబ్బిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అను అతను సెక్రటెరియట్ నందు ఉద్యోగం చేస్తున్నట్లు చెప్పగా ఫిర్యాదు అయిన ఆసుల జగన్ తన అన్న కొడుకు అయిన ఆసుల నాగరాజు అను అతను చదువుకుని ఖాళీగా ఉన్నట్లు, ఏదైనా ఉద్యోగం ఇప్పించమని అడగగా ప్రభాకర్ రెడ్డి ఉద్యోగం ఇప్పించాలంటే ఐదు లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని చెప్పగా ఫిర్యాదు అయిన జగన్ 16.07.2021 వ తేదీన సత్తెనపల్లి యాక్సిస్ బ్యాంకు నుండి 2,50,000/-రూపాయలు ప్రభాకర్ రెడ్డి కి ట్రాన్స్ఫర్ చేసినట్లు,

ఆ తరువాత ప్రభాకర్ రెడ్డి ని ఎన్నిసార్లు ఉద్యోగం గురించి అడగగా అదిగో ఇదిగో అని ఇప్పటివరకు ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు అడిగితే చంపుతానని బెదిరిస్తున్నందుకు గాను తగిన న్యాయం కొరకు ఈరోజు ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.



? నరసరావుపేట ఎల్ టి నగర్ నందు నివాసం ఉంటున్న కాటుమాల సంగీతరావు అను అతను చిలకలూరిపేట రోడ్డు ఓవర్ బ్రిడ్జి పక్కన గల లూథరన్ హై స్కూల్ మెయిన్ గేటు పక్కన స్థలమును కొనుగోలు చేసినట్లు, ఆ సమయంలో విక్రయించిన లూథరన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ 14 మంది సంతకాలు చేసి పాస్టర్ గారు స్టాంపు వేసి సంతకం చేసి సదరు స్థలమును ఫిర్యాదుకు స్వాధీన పరిచినట్లు, అయితే నాకు విక్రయించిన స్థలమునందు కొండమూడి ప్రీతి కుమార్ మరియు రత్నకుమార్ అనువారు అక్రమంగా గోడలు కడుతుండగా ది. మార్చి06.2025 వ తేదీ సాయంత్రం ఆరు గంటల సమయంలో ఈ స్థలం వద్దకు వెళ్లగా ఫిర్యాదుని పెట్టి కొట్టినట్లు మరియు ఒరిజినల్ డాక్యుమెంట్ వారికే అప్పగించమని బెదిరిస్తున్నందుకుగాను తమ న్యాయం కొరకు శ్రీ ఎస్పీ గారిని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.

? నరసరావుపేట పోస్టల్ కాలనీకి చెందిన తుమ్మా రామాంజనేయులు అనువారు తన చిన్ననాటి స్నేహితుడు అయిన తన్నీరు రవికుమార్ కు వ్యాపారం నిమిత్తం ఫిర్యాదు ద్వారా మిత్రుల వద్ద నుండి మొత్తంగా 1,25,00,000/- రూపాయలు తీసుకుని నాలుగు సంవత్సరాలుగా డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నట్లు డబ్బులు అడిగినప్పటి నుండి రవికుమార్ తన భార్య చేత కేసు పెట్టిస్తానని మరియు ఐపి దాఖలు చేస్తానని బెదిరిస్తున్నందుకు గాను తగు న్యాయం కొరకు ఎస్పీ ని కలిసి ఇవ్వడం జరిగింది.

? చిలకలూరిపేట గ్రామ నివాసి అయిన కీర్తి లక్ష్మణ కు చిలకలూరిపేట గడియార స్తంభం సెంటర్ నందు గల షాపును చుండూరు నరేంద్ర అను వ్యక్తికి నెలకు 19 వేల రూపాయల చొప్పున అద్దెకు ఇవ్వగా ది. జూలై.07.2024 వ తేదీ నుండి అద్దె చెల్లించకుండా షాపు తెరవకుండా, కనబడకుండా వెళ్ళిపోయినట్లు అనేక సార్లు ఫోన్ చేసిననూ ఫోన్ లో ఫిర్యాదుని అసభ్యకరంగా బూతులు తిడుతూ షాపు ఖాళీ చేయను, నీకు దిక్కున చోట చెప్పుకో అని బెదిరిస్తున్నట్లు, తనకు తెలియకుండా షాపు తాళాలు తీస్తే షాపులోని సామాను పోయాయని ఫిర్యాదు మీద కేసు పెడతానని బెదిరిస్తున్నందుకు గాను ఈరోజు ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది

? అచ్చంపేట గ్రామానికి చెందిన వలేరు హనుమా అను అతని వద్దనుండి విజయవాడకు చెందిన నాగరాజు మరియు అతని దగ్గర పని చేసే లతా అనువారు ఉద్యోగం ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి ఫిర్యాదు వద్ద నుండి అక్షరాల రెండున్నర లక్షల రూపాయలు తీసుకొని మోసం చేసినటువంటి డబ్బులు అడుగుతుంటే ఎటువంటి రెస్పాన్స్ లేకుండా రెండు నెలలో ఇస్తామని మభ్యపెడుతున్నందుకు గాను ఎస్పి ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.

? గురజాల మండలం పల్లెగుంత గ్రామానికి చెందిన నార్ల ఆదిలక్ష్మి రెండవ కుమారుడు అయిన నార్ల లక్ష్మణరావు 10 లక్షల రూపాయలు పోటు రామ్మూర్తి వద్ద అప్పుగా తీసుకొని అప్పు చెల్లించినందుకుగాను ఫిర్యాదు ఇంటిని మరియు భూమిని ఆక్రమించుకున్నట్లు తన జీవిత ఆధారమైన భూమిని వారి వద్ద నుండి తిరిగి ఇప్పించవలసిందిగా ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.

? సత్తెనపల్లి పట్టణం వెంగల్ రెడ్డి నగర్ కు చెందిన జడ సురేష్ అను అతను బజాజ్ ఫైనాన్స్ నందు పర్సనల్ లోను 90, 046/- రూపాయలు తీసుకున్నట్లు దానికిగాను వారికి 1,13,132/- రూపాయలు చెల్లించిన తర్వాత ఐదు లక్షల లోన్ ఇప్పించుట కొరకు 30 వేల రూపాయలు వెంకటేశ్వర్లు అదనంగా అడుగగా ఫిర్యాదు ఆ డబ్బులు ఇవ్వకపోవడంతో బాధలోనూ రద్దు చేయకుండా ఇంకా రెండు లక్షల రూపాయలు చెల్లించాలని బెదిరిస్తున్నందుకుగాను సదరు బజాజ్ ఫైనాన్స్ కంపెనీ వెంకటేశ్వర్లు మీద తగు చర్య తీసుకుని వలసిందిగా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.

? ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహకారాలు అందించారు.